జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం, మార్చి 8, 2024 పేజీలు 12

- అంగరంగ వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- జాతరకు వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు
- ప్రభుత్వ తరుపున మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాల సమర్పణ
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు
- ఆధ్యాత్మికత ఉట్టి పడేలా 'శివార్చన'
- భద్రత పరంగా పోలీసుల పటిష్టమైన బందోబస్తు



# రాజన్న క్షేత్రానికి మహా శోభ



వేములవాడ, మార్చి 7, (ప్రజాజ్యోతి): వేములవాడ రాజన్న క్షేత్రం 'మహా శోభ'ను సంతరించుకుంది. గురువారం మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా ప్రారంభం అయ్యాయి. జాతరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వస్తున్న సందర్భంగా అధికారులు రూ.2.95 కోట్లతో ఏర్పాట్లు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఈవో కృష్ణ ప్రసాద్ లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ ఆలయ గర్భగుడి, మహామండపం, ఆలయంలో లోపలికి వెళ్లే దారులలో పాటు ఆలయం చుట్టు ప్రక్కల రంగు రంగు పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ గోపురాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. వేములవాడకు వచ్చే దారులతో భక్తులకు స్వాగతం పలికేందుకు విద్యుత్ దీపాలు, పూలతో స్వాగత తోరణాలను తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ స్థలంలో చలువ పందిల్లు, త్రాగునీటి వసతి, మరుగు దొడ్లు, క్యూలైన్ల ఏర్పాట్లు, ఆధ్యాత్మిక ఉట్టి పడేలా శివార్చన కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు ఉచిత సౌకర్యం, అల్పాహార భోజన సేవలను అందుబాటులో ఉంచారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివ రాత్రి వేడుకల సందర్భంగా ఆలయంలో నిర్వహించేఆర్జితసేవలైన అభిషేకాలు, కళ్యాణాలు, కుంకుమపూజలు, వ్రతాలను భక్తుల రద్దీ నేపథ్యంలో రద్దు చేశారు. భక్తులప్రధానాలయంలో లఘుదర్శనం కల్పిస్తున్నారు. మహ శివ రాత్రి వేడుకల్లో పాల్గొనేందుకు లక్ష మంది భక్తులు వస్తారనిఅంచనాలతో అధికారులు

మిగతా 2లో..












# రాజన్న క్షేత్రానికి మహా శోభ

మొదటిపేజీ తరువాయి..
ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి రోజున వేములవాడ ఆలయంలో జాగారాలు చేయడంఆనవాయితీగా వస్తుంది. పదివేల మంది భక్తులు జాగారాలు చేసుకునేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది జాతరలో భక్తులకు ఏర్పాట్లు కల్పిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు.

**రాజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, టీటీడీ డిప్యూటీ ఈవో ధర్మారెడ్డి**

**-స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది, కలెక్టర్, ఎస్పీలు**

వేములవాడలో శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వారికి ఆలయ అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆద్వర్యంలో ఆలయ డిప్యూటీ ఈవో ధర్మారెడ్డి . రాజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించారు.కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, ఈ. ఓ కృష్ణ ప్రసాద్ దేవాలయ కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**భద్రత పరంగా పోలీసుల పటిష్టమైన బందోబస్తు**

మహాశివరాత్రి జాతర మహోత్సవానికి తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండ ప్రక్క రాష్ట్రాల నుండి లక్షాలాదిగా భక్తులు వస్తారనే అంచనాతో. దేవాలయ పరిసర ప్రాంతాల్లో 1400 మంది పోలీసులు, 642 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ రూమ్ సెంటర్ కి అనుసంధానం చేసి 24 గంటలు పోలీసుల పర్యవేక్షణలో చేస్తున్నారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యవసర సేవలు అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతర జరగే ప్రాంతాలు, బస్టాండ్లల్లో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. 104, 108 వాహనాలను ఆలయ పరిసరాల్లో అందుబాటులో ఉంచారు. డీఎస్పీలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జాతర జరిగే ప్రాంతాలు, భక్తులు సంచరించే ప్రాంతాలను పోలీసులు పలుజోన్లుగా విభజించారు. బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు సీసీకెమెరాల పుటేజిలను పరిశీలిస్తూ పోలీసులకు సూచనలు ఇస్తున్నారు. దీంతో పాటు బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ ఆలయపరిసరాలు, పట్టణంలో ప్రయాణ ప్రాంగణాలు, భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలను క్షుణ్ణంగా తణిఖీలు నిర్వహిస్తున్నారు. మూడు ఫైరింజన్లు, మూడు ఫైర్ బైక్ లు అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయి. భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు 200మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారు. గుడిచెరువు, భక్తులు సంచరించే ప్రాంతాల్లో ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేశారు.

**భక్తులకు ఉచితంగా అల్పాహారం**

రాజన్నఆలయానికి శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఆలయ పరిసరాల్లోని పలు ప్రాంతాల్లో ఉచితంగా అల్పాహారంఅందిస్తున్నారు. గుడిచెరువు, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి పులిహోర అందిస్తున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. తాగునీటి ప్యాకెట్లను భక్తులకు సరాఫరా చేస్తున్నారు. భక్తులకు తాగునీటి కోసం 3లక్షల శుద్దజలప్యాకెట్లను అందుబాటులోఉంచారు. ఎప్పటికప్పుడు క్యూలైన్లల్లో భక్తులరద్దీ, ఆలయంలో పరిస్థితిపై దివ్యవాణి ద్వారా వినిపిస్తున్నారు. రాజన్నఆలయం తరపునా భక్తులకు అల్పాహారం పార్వతిపురంలో ఏర్పాటు చేసిన శిభిరంలో అందిస్తున్నారు. జాతరలోపారిశుద్ధ్యం అదుపులో ఉంచేందుకు 800 మంది కార్మికులను అందుబాటులో ఉన్నారు. ప్రతి వందమీటర్లకు ఒకకార్మికుడిని నియమించి పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టారు. జనాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో మోబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ లు పరిశీలిస్తున్నారు.














### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయానికి
## ధర్మకర్తల మండలి ఏర్పాటు

సుల్తానాబాద్, మార్చి 7( ప్రజా జ్యోతి): మున్సిపల్ పరిధిలోని పూసాల లో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయనున్నట్లు ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ టి శ్రీకాంత్ రావు తెలిపారు. దేవాలయానికి ఏర్పాటు చేసే ధర్మ కర్తల మండలి లో ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీతో పాటు వ్యవస్థాపక కుటుంబ సభ్యులు 20 రోజులలోగా శ్రీయుత ఉప కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ లేదా శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ కు దరఖాస్తులు పంపవలసిందిగా కోరారు కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు

## గోదాం నిర్మాణానికి భూమిపూజ



కథలాపూర్, మార్చి 7(ప్రజాజ్యోతి): మండలంలోని అంబారిపేట గ్రామంలో నూతన ఎరువుల గోదాం నిర్మాణం కోసం భూషన్ రావు పేట్ సొసైటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ మాట్లాడుతూ రైతుల ఎరువుల కోసం గోదాం నిర్మిస్తున్నట్లు గత ప్రభుత్వం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వారి వెంట కథలాపూర్ మండల జడ్పీటీసీ నాగం భూమయ్య,ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్స్ వర్ధినేని నాగేశ్వర్ రావు, గుండారపు సౌజన్య గంగాధర్, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు,గ్రామ మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్,ఎంపీటీసీ వేముల గంగరాజం, మాజీ ఎంపీటీసీ శ్రీరాముల ప్రకాష్,పాక్స్ డైరెక్టర్లు క్యాతం అనంత రెడ్డి, తీపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అంబటి రవి, చీటి విద్య సాగర్ రావు,బద్దం మహేందర్,కరిపే సత్యం,తిక్క రవి, జవ్వాజి మల్లారెడ్డి,మహిళా నాయకురాలు తోట గిదావరి గ్రామ వి డి సి సభ్యులు పాక్స్ సీఈఓ ఉషాకోళ్ల అరుణ్, సిబ్బంది నక్క రవి,రిక్కల సంజీవ్ తదితరులు ఉన్నారు.

### విధ్యార్థులకు
## పరీక్ష పరికరాలు అందజేసిన కానిస్టేబుల్



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 7 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన, గుజ్జరి సుమన్ జగిత్యాలలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు, తాను చదువుకున్న పాఠశాలలో ఈనెల18నుండి ,పదవతరగతి విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నరు అని తెలిసి ,వారికి పరీక్ష పరికరాలనుఅందజేయడంజరిగింది ,జగిత్యాలలో విధులునిర్వహిస్తూ ,భగత్ సింగ్ యువసేన సహాయం తోవారుపరికరాలనుఅందజేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమం లో యూత్ సభ్యులు శివ,మనోహర్ ,సాయికుమార్,అభి,అమృత్ చారి, వంశీ,శరత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**
**516 బృందాలతో మార్చి 11 నుంచి మార్చి 24 వరకు కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్**
**కుష్టు వ్యాధి ప్రాథమిక నిర్ధారణ కోసం లక్షణాలపై విస్తృత ప్రచారం చేయాలి**
**కుష్టు వ్యాధిపై అపోహలను నివృత్తి చేయాలి**
**కుష్టు వ్యాధి నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -07: కుష్టు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్టు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ, జిల్లాలోని కుష్టు రోగుల నిర్ధారణ కోసం మార్చి 11 నుంచి మార్చి 24 వరకు 516 బృందాలతో కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ప్రతి వైద్య బృందంలో ఒక ఆశ కార్యకర్త సభ్యులుగా ఉంటారని, 116 సూపర్ వైజర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని, 2 లక్షల 2 వేల 297 ఇండ్లలో గుర్తింపు క్యాంపెయిన్ జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. కుష్టు వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలు తొలగించేందుకు అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని, కుష్టు వ్యాధి నియంత్రణపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సూచించారు. కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహించే సిబ్బందికి అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని, ప్రభుత్వం నిర్దేశిత నమూనాల్లో రిపోర్టులు సకాలంలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. వైద్య బృందాలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఇంటింటికి తిరిగి ఇంటిలో ఉన్న సభ్యులందరినీ ఏమైనా స్పర్శ లేని (మొద్దు బారిన), రాగి రంగులో కనపడే మచ్చలు ఉన్నాయా అని పరిశీలించి, అనుమానిత లక్షణాలను గుర్తించిన వారి జాబితాను స్థానిక వైద్యాధికారికి సిఫార్సు స్తారని, స్థానిక వైద్యాధికారి వీరిని పరిశీలించి వారికి కుష్టు వ్యాధి సోకినది, లేనిది నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. కుష్టి వ్యాధిని ముందస్తుగానే గుర్తిస్తే చికిత్స చేయడం సులభం అవుతుందని, కుష్టు వ్యాధి పట్ల ఉన్న సోషల్ స్టిగ్మా కారణంగా లక్షణాలను దాచిపెడితే అంగవైకల్యం వస్తుం దని అన్నారు. కుష్టి వ్యాధి పట్ల సమా జంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రచారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. కుష్టు వ్యాధి సోకిన వారికి ఉచితంగా ప్రభుత్వం నుండి మందులు అందిస్తామని, ఒకటి నుండి ఐదు సర్శ లేని మచ్చలు కలవారికి ఆరు నెలల ఎం.డి.టి. (బహుళ ఔషద) చికిత్స, అంతకంటే ఎక్కువ మచ్చలు కలిగిన వారికి 12 నెలల చికిత్స అందించబడుతుందని అన్నా రు. కుష్టు వ్యాధి లక్షణాలను తొందరగా నిర్ధారించుకొని మందులు వాడ డం వలన పూర్తిగా కోలుకోవచ్చునని, వ్యాధిని సకాలం లో గుర్తించకుంటే అంగవైకల్యం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అంగవైకల్యం ఏర్పడిన తరువాత మందులు వాడినప్పటికీ కుష్టు వ్యాధి నయమవు తుంది కానీ, అంగవైకల్యం అలానే ఉంటుందని, అందువల్లన ఆశాలు ఇంటి వద్దకు వచ్చినప్పుడు అనుమానం ఉన్నవారు సందేహ పడకుండా వారితో పరీక్ష చేయించుకొని, వైద్య బృందాలకు సహకరించాలని కోరారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని, ప్రస్తుతం మన జిల్లాలో 63 మంది చికిత్స పొందుతున్నారని అన్నారు. కుష్టు వ్యాదిపై ఎటువంటి అపోహాలకు గురికావద్దనీ, ప్రతి ఒకరు ఆశాలు ఇంటికి వచ్చినప్పుడు పరీక్షలకు సహాకరించాలని కోరారు. కుష్టు వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే త్వరితగతిన నయం చేయవచ్చని, కుష్టు వ్యాధి లక్షణాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచా రం నిర్వహించాలని గ్రామ పంచాయతీలలో, పట్టణాలలో, అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.కృపా బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డిపిఎంఓ పి.జయాకర్, జడ్పీ సీఈఓ కే.నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.ఏ.ఎస్.పి.లత, జిల్ల సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చలివేంద్రం ప్రారంభం



మల్లాపూర్ మార్చ్ 7 ( ప్రజా జ్యోతి) : మండలంలోని ముత్యంపేట గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో సుమన్ యూత్, ఉయ్యాల సుకుమార్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత చలివేంద్రాన్ని సుమన్ యూత్ సభ్యులు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సుమన్ యూత్ నాయకులు మాట్లాడుతూ ఉయ్యాల సుకుమార్ అనేక సేవా కార్యక్రమాలు చేసేవారని తెలిపారు. ఆయన చిన్న వయసులోనే ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి కోరుట్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో మినీ బస్టాండ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనేకమంది నిరుపేదలకు శీతాకాలంలో బట్టలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆకలితో అలమటించే వారికి పలు సందర్భాలలో అన్న దానం చేస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత చలి వేంద్రం లో 365 రోజులు ఉచితంగా ప్రయాణికులకు తాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు.తమ యూత్ కు అన్ని విధాల సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ తండ్రి విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు ఉయ్యాల నరసయ్య, ప్రముఖ పాత్రికేయుడు బలిజ రాజారెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు ఉయ్యాల శేఖర్,వ్యవస్థాపకులు గోడిసెల సృజన్,సభ్యులు బొల్లంరాజు,రఘు,చింతల సంతోష్,గొడిసెల శ్రీహరి,చింతల రాజశేఖర్,గుండా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బూత్ లెవెల్ ఆఫీసర్లతో
## సమీక్ష సమావేశం

జ్యోతి నగర్,(ప్రజా జ్యోతి), మార్చి 06: రామగుండము నియోజకవర్గంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లతో ఎన్టిపిసి మిలీనియం హాల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించబడినది. ఇట్టి సమీక్షా సమావేశంలో ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, ఫామ్ పెండెన్సీ, షిఫ్టింగ్, బి.ఎల్. ఓల ఇంటి-ఇంటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణి తదితర అంశాల పై చర్చించారు. ఇట్టి కార్యక్రమములో రామగుండం అంతర్గాం, పాలకుర్తి తహసిల్దార్ జి కుమారస్వామి, రామ్మోహన్, జ్యోతి, రామగుండం మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళ స్వావలంబనతోనే సమాజ నిర్మాణం

**టాపస్ జిల్లా బాధ్యులు అందే శివప్రసాద్**

కోరుట్ల మార్చే 7 ప్రజా జ్యోతి: మహిళా స్వావలంబనతనే నూతన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు అందే శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు అందే శివప్రసాద్ బచ్చువాల కిషన్ జుంబర్తి శంకరయ్య, మరియు మండల బాధ్యులు గాడిపెల్లి అంజయ్య, దాసరి రమేష్ మహిళా కార్యదర్శి పద్మశ్రీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వం మన ప్రగతికి సోపానం ప్రతి మహిళ స్వలంబనతో ముందుకు సాగుతూ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కేజీబీవీ లో పనిచేసే ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు .కేజీబీవీ ఇంచార్జ్ ఎస్ఓ స్వరూప మరియు ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, ద్యావన పెల్లి విష్ణు కుమార్, మంచి కట్ల నాగరాజు, బి.శ్రీమన్నారాయణ, పిస్క రమేష్★ గార్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయురాలను సిబ్బందిని ఘనంగా సన్మానించారు.





## పొన్నం ఆత్మీయ సమ్మేళనానికి గౌడన్నలు తరలిరండి

**గౌడ సంఘ నేత గొల్లపల్లి రామ గౌడ్**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 7 ( ప్రజా జ్యోతి) : ఈనెల 10న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆత్మీయ సమ్మేళనం జరగనున్నందున గౌడ అన్నలు వేలాదిగా తరలిరావాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గం అధ్యక్షులు గొల్లపల్లి రామా గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతా కార్మికుల సంక్షేమం కోసం పొన్నం ప్రభాకర్ నిరంతరం పాటుపడుతున్నారని ఆయనకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు లభించినందున ఇది ప్రతి గౌడు కు లభించిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. గౌడ అన్నల సంక్షేమం కోసం పలు సంఘాలు పనిచేస్తున్నాయని వీరందరూ ఐక్యంగా ప్రతి గౌడ సోదరుడు ఈ ఆత్మీయ సమ్మేళన సమ్మేళనానికి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, మెట్ పల్లి మండల అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీం పట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్, మెట్పల్లి పట్టణ అధ్యక్షులు గుండ గాని విద్య సాగర్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఆరాధనోత్సవాలు ప్రారంభం



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 7 ( ప్రజా జ్యోతి) : మహాశివరాత్రి పర్వదినం ను పురస్కరించుకొని పట్టణంలోని పద్మశాలి భవన్ నందు శ్రీమార్కండేయ దేవాలయంలో మహాశివరాత్రి ఆరాధనోత్సవాలు గురువారంప్రారంభమాయ్యాయి అధ్యక్షులు రాజారాం నేతృత్వంలో ఆలయాన్ని విద్యుద్దిపాఅలంకరణలతో సర్వంగా సుందరంగా ముస్తాబు అయ్యింది. శుక్రవారం ఉదయత్ పూర్వం 3:30 గంటలకు సుప్రభాత సేవా4:30గంటలకుమహాన్యాసాపూర్వక రుద్రాభిషేకం, సామూహికఅభిషేకాలు,అర్చనలు,నిత్య పూజ విధిసాయం కాలం శివ నామస్మరణ,భజనకార్యక్రమం , భక్తి గీతాలాపన ప్రముఖ వాగ్గేయ కళాకారులచే వాయిద్య విభవరి రాత్రి 12 గంటలకు లింగోద్భావ దర్శనం, శివనమా స్మరణ, బిల్వ పత్ర సమర్పలోకానాయకుడైనా మార్కండేయ స్వామి దివ్యరూప సాక్షాత్కారానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించ వలసిందిగా మనవి.మహా శివరాత్రి పండుగ పర్వ దినం ప్రతి గృహంలో సంతోష యనంగా సాగే పవిత్ర పుణ్య కాలం.శివోహం.. శివోహం.. శివోహం.... ఈ కార్యక్రమంలో శివ భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోంది

**వచ్చే ఎన్నికల్లో బిజెపి సర్కార్ కు**
**ప్రజలే బుద్ధి చెబుతారు**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**




వేములవాడ, మార్చి 7, (ప్రజాజ్యోతి): బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ప్రభుత్వ రంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని నిర్వీర్యం చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు . గురువారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఏఐసీసీ,పీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని ఎస్బిఐ శాఖ ముందు మహాధర్నా కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల బీజేపీ యొక్క ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధం విధించిందని అన్నారు. ఈ పథకం ద్వారా స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికలవిరాళాలపై పూర్తి సమాచారాన్ని మార్చి 6 లోపు బహిరంగపరచాలని, ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)ని కోర్టు ఆదేశించిందని, కానీ దానికి అనుగుణంగా నడుచుకోవాల్సిన బిజెపి ప్రభుత్వం దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా ఇస్తే, కా రేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం అవుతుందని భయపడుతుందన్నారు. బీజేపీ ఆందోళన చెందుతూ ఎలక్టోరల్ బాండ్ సమాచారాన్ని పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెస్తూ పెత్తనం చెలాయిస్తోందని అన్నారు. కోర్టు నిర్ణయంతో ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాయి అన్నారు. ఎలక్టోరల్ బాండ్ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి బీజేపీ పార్టీ ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుందని, ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55 శాతం ఉందన్నారు. ఎలక్టోరల్ బాండ్ వివరాలను పంచుకోవడానికి జూన్ వరకు పొడిగించాలని కోరుతూ ఎస్బిఐతో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు వేయించిందన్నారు. భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని బిజెపి ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రభుత్వ రంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని అన్నారు.

# ఐక్యూమైండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**మహిళ సాధికారిక కోసం**
**జనని ఫౌండేషన్ ఏర్పాటు**
**ఫౌండర్&చైర్ పర్సన్ బిస్మిల్లా యాసీన్**





మెట్ పల్లి ప్రతినిధి మార్చి 7 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని ఐక్యూమైండ్స్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో మహిళ దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్దఎత్తున కేక్ కట్ చేసి మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రసంగించారు.అనంతరం ఐక్యూ మైండ్స్ గ్రూప్ ఆఫ్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ బిస్మిల్లా యాసిన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు పోవాలని పురుషులతో సమానంగా అవకాశాలు అందుకోవాలని, అంతరిక్షంలో , యుద్ధ విమానాల్లో కూడా మహిళలు స్థానం సంపాదిస్తున్నారు అని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని పెద్దలు చెప్పినట్టు మహిళలు అందరూ ఉన్నతచదువులు చదువుకోవాలన్నారు. ,మహిళ దినోత్సవం పురస్కరించుకుని జనని ఫౌండేషన్ స్థాపిస్తున్నట్లు జనని ఫౌండేషన్ ఫౌండర్ చైర్ పర్సన్ బిస్మిల్లా యాసీన్ తెలిపారు. ఈ జనని ఫౌండేషన్ ద్వారా బాలిక విద్య మహిళలల నైపుణ్య శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఉపాధి అవకాశాలు,స్వయం ఉపాధి కల్పించడం, మహిళల సమస్యల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వాళ్లలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించడం లాంటి అంశాలతో మహిళల సాధికారిక, సర్వముఖాభివృద్ధికి మా జనని ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు మహిళ సాధికారిక కోసం జనని ఫౌండేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఫౌండర్&చైర్ పర్సన్ బిస్మిల్లా యాసీన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ మైండ్స్ సంస్థల సీఈవో యాసిన్ అధ్యాపక బృందంమనోహర్, రాజేందర్, ఉమ, మహేశ్వరి, రఘు, శ్యామల, అఖిల, భవాని, అనూష, రమ్య, శ్రీయ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెమర్చిన కండ్లు - రైతు నాగలి గుర్తు

**ముత్యంపేట్ నిజాం ఫ్యాక్టరీ పునర్ వైభవం కోసం**
**చేసిన కృషి ధాత**
**ఆశయం నెరవేరకుండానే నిష్క్రమించిన**
**మహోన్నత వ్యక్తి కొమిరెడ్డి రాములు**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 7 ( ప్రజా జ్యోతి) : ఒక రైతు బిడ్డగా సాటి రైతుల కష్టాన్ని అర్థం చేసుకొని, అనుక్షణం వారి భవిష్యత్తు కోసం ఆలోచిస్తూ ముత్యంపేట నిజం షుగర్ ఫ్యాక్టరీ పునర్ వైభవం కోసం అందమైన కలలు కంటూ ఆశయం నెరవేరకుండానే ఈ లోకము నుండి మౌనంగా నిష్క్రమించిన మహోన్నత వ్యక్తి కొమిరెడ్డి రాములు నిరంబడారతో , నిబద్ధతతో, నిజాయితీతో, నిస్వార్ధంగా సేవలందిస్తూ రైతుల సంతృప్తి లో తన సంతృప్తినీ వెతుక్కున్న గొప్ప వ్యక్తి కొమిరెడ్డి రాములు. రైతుల మెడలో గర్వంగా వేలాడే ఆకుపచ్చని కండు వాకు బ్రాండ్ అంబాసిడర్ కొమిరెడ్డి రాములు . పార్టీలకు అతీతంగా తనను ఆదరించి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు గాడ్ ఫాదర్ కొమిరెడ్డి రాములు . ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ఉద్యమాలపై తెగించి పోరాడే కార్యకర్తల క్రమశిక్షణ, సింప్లిసిటీ కి కేర్ ఆఫ్ అడ్రస్ కొమిరెడ్డి రాములు. తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలను చవిచూశాడు, ఎన్నో పరాభావాలను అనుభవించాడు. కానీ ఆయనను చివరిగా ఆదుకున్నది.. అసెంబ్లీలో రాజుల అడుగు మోపడానికి దోహదం చేసింది రైతు నాగలి గుర్తు. ఆయన చనిపోయే చివరి రోజుల్లో తనకు అత్యంత సన్నిహితులైన కార్యకర్తలతో, బిడ్డా నా రాజకీయ జీవితం లో నేను సంపాదించిన ఆస్తి ఏమైనా ఉంది అంటే.. తన నివాసంలో ఒక మూలాన కట్టెతో చెక్కించిన నాగలి గుర్తును చూపిస్తూ చెమర్చిన కళ్ళతో.. అదే నా ఆస్తి అనడం ఇప్పటికి కార్య కర్తలను,ప్రజలను మమ్మల్ని కన్నీరు కారుస్తుందంటున్నారు ఆయన అభిమానులు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధిలో పురోగతి సాధించాలి

**మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్**




మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 7 ( ప్రజా జ్యోతి) : మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధిలో పురోగతి సాధించాలని మెట్పల్లి మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మహిళ న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు చట్టసభలతో పాటు, ఉద్యోగ రంగాలలో రాణించి ముందుకు కొనసాగాలని సూచించారు. ఈరోజు దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టు హైకోర్టు కిందిస్థాయి కోర్టులలో మహిళా న్యాయమూర్తులు అనేకమంది ఉన్నారు కాబట్టి ఈరోజు చదువుతున్న విద్యార్థులు న్యాయవ్యవస్థలో కూడా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, మహిళా న్యాయవాదులు సుమలత, సురక్ష, స్రవంతి, విజయలక్ష్మి, మానస, స్వప్న, న్యాయవాదులు రాజ్ మహమ్మద్,మగ్గిడి వెంకట నరసయ్య,జిల్లా వెంకటేశ్వర్లు,బర్ల లక్ష్మణ్, కోటగి వెంకటస్వామి రాంభూపాల్,బద్దం శంకర్ రెడ్డి, రాజేందర్,అలల సత్యం, సుధాకర్,పసునూరి సుదర్శన్, కంతి మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్ జగన్ మహేష్ అశోక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా ఆఫీసర్ లు గా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు తీసుకున్న ఉమ,పల్లవి



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 7 ( ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి యాస్మిన్ భాషా చేతులమీదుగా మెట్ ప ల్లి మున్సిపల్ ఉద్యోగు రాల్లాయిన రెవిన్యూ ఆఫీసర్ కే ఉమా,మెప్మా ఆపరేటర్ బి.పల్లవి లు ఉత్తమ మహిళలుగా ఎన్నికై ప్రశంస పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ఉద్యోగులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, అధికారినిలు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేత



గన్నేరువరం మార్చి 4 (ప్రజా జ్యోతి) : గన్నేరువరం మండలంలో పలు సేవా కార్యక్రమాలలో ముందుకు వెళుతున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గన్నేరువరం మండలంలోని జంగాపల్లి, జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 116 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ , పెన్నులు ,హాల్ టికెట్ కవర్స్ అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని మంచి మార్కులతో విజయాలు అందుకోవాలని సూచించారు. పరీక్షలో పది కి పది గ్రేడ్ వచ్చిన విద్యార్థులకు 5 వేల రూపాయల బహుమతి అందజేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య ,షీలా, శ్రీలత, గంట గౌతం,సాయిదీప్, పొన్నాల సంతోష్, సంతోష్ రెడ్డి, జంగాపల్లి ఉపాధ్యాయుల బృందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

గన్నేరువరం మార్చ్7 ( ప్రజా జ్యోతి ) రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. హైదరాబాద్ – కరీంనగర్ రాజీవ్ రహదారిపై ప్యారడైజ్ జంక్షన్ నుండి శామీర్ పేట వరకు నిర్మించే ఎలివేటేడ్ కారిడర్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం బంజరాహిల్స్ లో డా.బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల, మార్చి 7 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్దగల రైతు వేదికలో గురువారం స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 36,04,176 రూ కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దొంగ ఆనంద రెడ్డి,దారం ఆదిరెడ్డి,రామాంజనేయులు, ఎమ్మార్వో మునిందర్,గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ కనక సోమేశ్వరుడి కళ్యాణం

**జాతర ఉత్సవానికి ముస్తాబవుతున్న శివేశ్వరుడు**
**1200 ల చరిత్ర గల సోమేశ్వర ఆలయం**
**ఈ నెల 10 వరకు జాతర ఉత్సవాలు**
**ఘనంగా శనివారం రథోత్సవం**
**ఆదివారం గ్రామంలో ఉరుసు పండగ**
**కనక సోమేశ్వరుడి కళ్యాణ కమనీయం**





మల్లాపూర్ మార్చి 7( ప్రజా జ్యోతి) : పచ్చటి చెట్లు,పకృతి అహ్లాదకరమైన వాతావరణంలో చూడపక్కటి సోమేశ్వరుడి కొండపైన కోరిన కొర్కెలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారం చేస్తూ శివలింగ రూపాదారుడు మహాశివుడు కొలువుదీరాడు. భక్తుల ఇలవెల్పుగా మారిన శ్రీ సోమేశ్వరుడి కొండపైన ఏటా భక్తులు మహాశివరాత్రి సమయంలో ప్రత్యేక పూజలు జరిపించి జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని అధిక సంఖ్యలో శివ దీక్షావరులు 41 రోజులు మాల ధరించి నియమ నిష్టలతో శివరాత్రి రోజు వరకు ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారి కృపకు పాత్రలు అవుతారు. ప్రతి సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సముద్ర మట్టానికి 800 మీటర్ల ఎత్తులతో ఉన్న కొండపైన సోమేశ్వరుడు శివలింగం రూపంలో కొలువుదీరాడు. ఈఆలయం కాకతీయుల కాలంలో నిర్మించినట్లు చారిత్రక ఆధారా లు ఉన్నాయి. 1200 ఏళ్ళ చరిత్ర ఉన్న సోమేశ్వరుడి ఆలయానికి భక్తులు ఏటా వేల సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శివలింగం రూపంలో ఉన్న మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శుక్రవారం మహాశివరాత్రి స్వామి వారి కళ్యాణ మహోతం నిర్వహిస్తారు.ఈ నెల 09న శనివారం కొండ కిందకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం. రాత్రి సమయంలో రథోత్సవాన్ని వైభవోపేతంగా ఆలయ కమిటి సభ్యులు నిర్వహిస్తారని తెలిపారు. 10 ఆదివారం గ్రామంలోని హనుమాన్ మందిరం ఆవరణ ప్రాంతంలో ఉరుసు ఉత్సవాలు గ్రామ ప్రజలు జరుపుకుంటారు. ఐదు రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు నీటి వసతులు, కరెంటు సమస్యలు లేకుండా కొండపైకి రాత్రి సమయంలో భక్తులు ఎక్కడానికి ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుప్రసిద్ద ఆలయమైన సోమేశ్వరుడి ఆలయానికి నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ నుండి భక్తులు అధిక సంఖ్మలో వస్తారని వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూసుకుంటామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహా శివరాత్రి నలుమూలల నుండి వచ్చిన భక్తులు జాగారం ఉండి ఉపవాసంతో కొండపైన ప్రత్యేక పూజలు రాత్రి సమయంలో శివయ్యకు జరిపిస్తారు. ఇలా జరిపించడం వల్ల వారి పాపాలు కడతేరి, పుణ్య ప్రాప్తి కలుగుతుందని నమ్ముతారు.

# ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు

**మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి**
**ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ**

ముత్తారం మార్చి ,7 (ప్రజా జ్యోతి) మండలంలోని ఖమ్మంపల్లి గ్రామం లో భాగంగా మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ లింగామల్ల రమాదేవి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈసందర్భంగా అడవి శ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ మాట్లాడుతూ మహిళా వంటింట్లో పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుడాలి ఈ రోజుల్లో రాజకీయాలలో కావచ్చు విద్య రంగం లో వైద్య రంగం లో పలు సొసైటీ కార్యక్రమం లో దూసుకు పోతున్నారు మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి అని అన్నారు లింగమల్ల రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిలుగా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు బందెల. యాధలక్ష్మీ, స్త్రీ శక్తి ఎంటర్ ప్రైజెస్ అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి ఎంటర్ప్రిజేస్ వారి సౌజన్యంతో ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు అనంతరం ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ ని అంగన్వాడీ టీచర్స్ బద్రి రమాదేవి మంథని తిరుమల ని శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం సుమలత మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉండలని వ్యాపార రంగాలలో చిన్న చిన్న వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసుకొంటూ అభివృద్ధి చెందలన్నారు అన్నారు స్త్రీ శక్తి ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా వచ్చినటువంటి ఎస్సి ఎస్ టి రాష్ట్ర నాయకుడు



పి ఆర్ నెల్సన్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో మల్లారం మండల మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ,పీక కిరణ్, ఏకు సతీష్ ములుగు ప్రేమ్ కుమార్ మంథని రాజు విజయ్ విశాల్ సందీప్ మడిపెల్లి దేవేందర్ అధిక సంఖ్యలో యువతి యువకులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# చంపుతాను అని బెదిరించిన కేసులో ముగ్గురికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**పది వేల రూపాయల జరమానా.**

సిరిసిల్ల టౌన్: మార్చి 7(ప్రజా జ్యోతి)ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి చంపుతాను అని బెదిరించిన ముగ్గరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10000/- రూపాయల జరమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల టౌన్ సి.ఐ రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణం శాంతినగర్ కు చెందిన దుడం సరస్వతి అనే మహిళ బీడీలు చేస్తూ జీవనం సాగుస్తుండగా తన భర్త అయిన దూడం రాజు @ రాజేంద్రప్రసాద్ 1 సంవత్సరం క్రితంసరస్వతి తన కొడుకులను, కూతురును వదిలిపెట్టి ఇంట్లో నుండి ఎటో వెళ్లి పోయినాడు. అప్పటినుండి సరస్వతి తన భర్త గురించి వెతుకుచుండగా తన భర్త స్నేహితుడు అయిన చిట్యాల మధు ని కలసి అడుగా మీ భర్త రజిత అను ఆమెతో కలిసి ఎటో వెళ్లినాడు అని చెప్పగా, సరస్వతి తన భర్త గురించి ఎంత వెతికినా వారి జాడ దొరకలేదు. 2015 జనవరి 28 న మధ్యాహ్నం అందాద ఒకటి గంటల ప్రాంతంలో శాంతినగర్ లోని సరస్వతి ఇంటికి చిట్యాల మధు ,నాయిని శంకర్, దుబ్బ నీరజ, అనే ముగ్గురు వ్యక్తులు మీ ఇల్లు ను నీ భర్త మాకు 25 లక్షలకు అమ్మినాడు మిగతా ఐదు లక్షలు తీసుకుని ఇంటిని కాళీ చేసి వెళ్లిపోండి అని బెదిరింపులకు పాల్పడగా అందుకు సరస్వతి ఇంటిని ఖాళీ చేయను అన్నందుకు పై ముగ్గురు వ్యక్తులు అక్రమంగా సరస్వతి ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలో ఉన్న సరస్వతి కొడుకు దూరం పవన్ కుమార్ కూతురు అనూష లను అడ్డుకొని ఇంటిని కాళీ చేయండి అని ఇష్టం వచ్చినట్లుగా బూతు మాటలు తిట్టుకుంటూ మీ పై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి జైల్లో పెడతాము,మేము బీఎస్పీ లీడర్లను ఖాళీ చేయకుంటే చంపుతామని బెదిరించగా,దుడం సరస్వతి సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ముగ్గురిపై అప్పటి ఎస్.ఐ చినా నాయక్ కేసు నమోదు చేసి,సాక్షులను విచారించారు విచారణ అనంతరం దర్యాప్తు అధికారి అయిన ఎస్సై మల్లయ్య కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు. సీఎంస్ ఎస్.ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ సాక్షులను కోర్టులో ప్రవేశెట్టాగా ప్రాసిక్యూషన్ తరుపున పి.పి. చెలుముల సందీప్ కూమర్ వాదించగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ గారు నేరస్తులు అయిన చిట్యాల మధు, నాయిని శంకర్, దుబ్బ నిరజ లకు ముగ్గురికి ఒక సంవస్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10000/- రూపాయల జరమానా విధించినట్లు సిరిసిల్ల సీ.ఐ రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు

# బీజేపీ అనుసరిస్తున్న విధానాలపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన

సిరిసిల్ల, మార్చి 7, (ప్రజాజ్యోతి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలపై ఒత్తిడి చేస్తూ వ్యవహరిస్తున్న తీరుపై రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం సిరిసిల్ల పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ శాఖ ముందు కాంగ్రెస్ నాయకులు బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర నాయకులు గడ్డం నరసయ్య, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, చేనేత సెల్ జిల్లా



అధ్యక్షులు గోనే ఎల్లప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, గడ్డం మధుకర్, నీలి రవీందర్, రాగుల జగన్, రిసిల్ల నియోజకవర్గం లోని పలు మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన హాఫిజ్ యూసుఫ్



కరీంనగర్ మార్చి 7 : నగరంలోని ముకరంపుర లో గల గ్రాండ్ హోటల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ పార్క్ ఆవరణలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హలీం స్టాల్స్ ఏర్పాటు కోసం వ్యాపారుల సౌకర్యార్థం అనుమతి ఇప్పించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు, మేయర్ యాదగిరి సునీల్ రావు కు, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ, సున్ని మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్ గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారులు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటిస్తూ హలీం స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సహకరించాలని ప్రభుత్వ సూచనలను ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. యావత్తు వ్యాపారుల అందరి తరపున ఎమ్మెల్యేకు,, మేయర్ కు, మున్సిపల్ కమిషనర్ కు, పోలీసు అధికారులకు యూసుఫ్ ఖాదిరి కృతజ్ఞతలు తెలిపారు.

### మల్లన్న స్వామి ఆలయ అధ్యక్షుడిగా
## మిట్టపల్లి నారాయణరెడ్డి నియామకం



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 7 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి కోరుట్ల మండలం పెద్దాపూర్ మల్లన్న స్వామి దేవస్థానం నూతన ఆలయ కమిటీఏర్పాటుజరిగింది.కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు అధ్యక్షతన మెట్ పల్లి జెడ్పిటిసి కాటిపల్లి రాధా శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పెద్దాపూర్ ఎక్స్ ఎంపిటిసి దొంతుల గంగయ్య ఎంపీటీసీ శంకరయ్య సమక్షంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . నూతన అధ్యక్షులుగా మిట్టపల్లినారాయణరెడ్డి . ఉపాధ్యక్షులు మెరుగు రమేష్ గౌడ్ పిల్లి మల్లేశం యాదవ్, ఖచ్చు శ్రీనివాస్ ధర్మకర్తలుగా, బైరి సురేష్ తెలుగంటి స్వామి ,గొర్రె నరసయ్యలు ఏకగ్రీవంగాఎన్నికైనారు.వీరిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు గ్రామ పెద్దలు శాలువాతో పూలమాలతో సన్మానం చేసి అభినందించారు . ఈ కార్యక్రమంలో పూజారి మహేష్ యాదవ్ తిప్పిరెడ్డి అంజిరెడ్డికాటీపల్లిలింగారెడ్డి ,చేపూరి రాజారెడ్డి , రమేష్రెడ్డి, ఎం రాజారెడ్డి పెద్దాపూర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొనడంతో వృద్ధురాలు మృతి

మల్యాల, మార్చి 7 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల కేంద్రంలో బట్టలు ఇస్త్రీ చేసుకొని జీవిస్తున్న రాయకుండా లచ్చవ్వ వృద్ధురాలు గురువారం ఉదయం రోడ్డు దాటుతున్న సమయంలో బైక్ పై అతివేగంగా వచ్చిన యువకుడు ఢీకొట్టగా తీవ్రగాయాలయ్యాయి. వృద్ధురాలిని అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి కళ్యాణం వైభోగం



బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 7 (ప్రజా జ్యోతి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగారంగా వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు అక్షింతలు సమర్పించారు. భక్తులు కొబ్బరికాయలు పూలు పండ్లు పసుపు కుంకుమలతో మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున, జడ్పీటిసి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్, ఈవో అడ్లూరి అనూష, ట్రస్టు పౌండర్ పోరండ్ల శంకరయ్య, ధర్మకర్తలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### నేడు శివ భక్తుల జాగారం
# కోరిన వరాలు ఇచ్చే రాత్రి మహాశివరాత్రి

మంథని, మార్చి 7 (ప్రజా జ్యోతి) శివ భక్తిని చాటుకునే రోజు శివరాత్రి మహా పర్వదినాన ఆ దేవదేవుని కరుణ కటాక్షాలను పొందేందుకు శివ మహాదేవుని ఆరాధన జాగరణ చేస్తారు అయితే ఇవి అన్ని భక్తిని తెలుపుకునేందుకు గల మార్గాలు ప్రతి శివాలయంలోనూ భక్తులు తమ భక్తి ప్రభత్తులను చాటుకుంటూ ఉంటారు. ముఖ్యంగా ఈ రోజున భక్తులు జాగరణ చేయడానికి ఉపక్రమిస్తారు. సాయంత్రం వరకు శివుని ఆరాధించి పూజించి సాయంత్రం తర్వాత స్వామి స్మరణలో రాత్రి అంతా నిద్రపోకుండా జాగ్రత్త కూర్చుంటారు. శివ పంచాక్షరి మంత్రాన్ని జపిస్తూ స్వామిని ఆరాధించి కీర్తిస్తారు. మహాశివరాత్రి రోజున కోరిన వరాన్ని ఇచ్చే రాత్రి ఈ మహాశివరాత్రి నిష్టతో ఆచరించే భక్తులకు కోరిన ప్రతి కోరిక తీరుతుందని నమ్మకం. మహాశివరాత్రి సమయంలో గ్రహాల కూటమి కూడా మారు తుంది. మనం నిటారుగా వెన్నెముకతో కూర్చున్నప్పుడు గ్రహాల అమరిక కుండలిని శక్తి వలె మన ప్రాణ శక్తిని పెంచుతుంది. యోగులు చాలామంది ఈ మహాశివరాత్రి రోజున ఉపవాసం ఉండి ముక్తిని పొందారు.

**చీకటిలోనే ఈ ప్రపంచం నిర్మితమైందని నమ్మకం**

సాధారణంగా శివరాత్రిని రాత్రిపూట జరుపుకుంటాం. మనం చీకట్లో ఎందుకు జాగరణ ఉండాలంటే కొన్ని కారణాలు ఉన్నాయి. చీకటి అనేది చీకటిలోనే ఈ ప్రపం చం నిర్మితమైందని అర్థం చేసుకోవాలి. మారుతున్న కాలంలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులు కూడా విశ్వంలోని అన్ని వస్తువులు శూన్యం నుండి పుట్టినవే. అలాంటి శూన్యాన్ని మనం శివునిగా పూజిస్తాం ఆరాధిస్తాం. దీనినీ అర్థం చేసుకోవడం వల్ల మనసు ఆనందం, సంతోషం అనే భావనలకు లోనవుతుంది.

# ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని వినతి పత్రం హాస్యాస్పదం

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల టౌన్, మార్చ్ 07 ( ప్రజాజ్యోతి ) ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కోరడం హాస్యాస్పదమని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు గతంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్ఆర్ఎస్ స్కీంను తీసుకువచ్చి ప్రజలను ఆగం చేసి వేల కోట్ల రూపాయలు సామాన్య మధ్య తరగతి ప్రజల నుండి వసూలు చేసి ఇప్పుడు దానిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను కలసి వినతి పత్రాలు సమర్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పై రుద్ది రాద్ధాంతం చేయటం సమంజసం కాదని నిజంగా బిఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధి ఉంటే ఎల్ఆర్ఎస్ ద్వారా ఎన్ని కోట్ల రూపాయలు వసూలు చేశారో ప్రజలకు వివరించి ప్రజలను క్షమాపణ కోరాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతుందని దీనిని ప్రజలు గమనించాలని కోరారు కావాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారి మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తుందని పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయిం మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం సంగ లింగం ఆన్వర్ లోకిని వెంకీ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిధులు ప్రైవేట్ వ్యక్తి వ్యాపారం



శంకరపట్నం, మార్చి5(ప్రజాజ్యోతి) మండలంలోని రాజాపూర్ అనుబంధ గ్రామం గొల్లపల్లిలో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ రూ. 15 లక్షల నిధులతో వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ నిర్మాణం 2016లో జరిగింది. దీనికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ తాగునీటి అవసరాల కోసము వేసిన బోరు నీటిని ఉపయోగిస్తున్నారు. దాని విద్యుత్ బిల్లును కూడా గ్రామ పంచాయితీ చెల్లిస్తుంది. కాగా ఈ ప్లాంట్ నిర్మాణంలో నుండగా గుత్తేదారు మధ్యలో వదిలేసి వెళ్లి పోయాడు. రాజాపూర్ గ్రామంలోనివాటర్ ప్లాంట్ చెడిపోగా మరమ్మతులకు నిధులు లేక గొల్లపల్లి లోనున్న వాటర్ ప్లాంట్ నిఉపయోగంలోకి తీసుకురావాలని గొల్లపల్లి గ్రామస్తులు కోరారు. ఆ విధంగా వాటర్ ప్లాంట్ ఉపయోగానికి పూనుకోగా అందులోని ఫిల్టర్లు లేకపోవడాని గమనించారు గ్రామ ఉప సర్పంచ్ అదే గొల్లపల్లి కి చెందిన వాడుగానిర్వహణ బాధ్యత తీసుకొని మరమ్మతు చేసి నడిపించారు. అనంతరం మూడేళ్ల నుండి ప్లాంట్ నీటిని విక్రయించి సొమ్ము చేసుకుంటూ ఇప్పటికీ గ్రామపంచాయతీకి స్వాధీనం చేయడం లేదని , పదవిచ్యుతుడైన ఉప సర్పంచ్ ఇంకా ఈ వాటర్ ప్లాంట్ తన గుప్పిట్లో పెట్టుకుని సొమ్ము చేసుకుంటూ లాభాలు గడిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన కుర్రె వెంకటమల్లు గురువారం గ్రామంలో ఆరోపించారు. అదేవిధంగా దీనిని గ్రామపంచాయతీ లేదా కమిటీని నియమించి స్వాధీనం చేసుకోవాలని కోరారు.దీనిపై గ్రామ ప్రత్యేక అధికారి ఖాజా బషీరుద్దీన్ ని వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని విచారణ చేసి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యదర్శి కిరణ్ బోరు నీటిని ప్లాంట్ కోసం వాడుతున్నది నిజమేనని, దాని విద్యుత్ బిల్లు గ్రామపంచాయతీ చెల్లిస్తుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదం కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్ష

### మూడు వేలరూపాయల జరిమానా



సిరిసిల్ల టౌన్: మార్చి 7(ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదం కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్షతో పాటు 3000/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ ప్రవీణ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం 2018 జూన్ 12 న ఎల్లారెడ్డిపేట కు చెందిన మాలోతు తుకారాం తన స్నేహితుడు భూక్య శ్రీనివాస్ తో కలిసి కారులో సిద్దిపేటకు వెళ్లి తిరుగు ప్రయాణంలో శ్రీనివాస్ కారు డ్రైవింగ్ చేస్తుండగా తుకారాం ప్రక్కన కూర్చున్నాడు. శ్రీనివాస్ అనే వ్యక్తి కారుని అతి వేగంగా నడపడం వలన ముస్తాబాద్ మండలం బధనకల్ గ్రామం వద్ద కారు బోల్తా పడగ ఈ ప్రమాదంలో తుకారాం తీవ్రంగా గాయపడ్డాడు. ఇట్టి సంఘటనపై ముస్తాబాద్ పోలీసులు శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిరిసిల్ల ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ ప్రవీణ్ గారు నేరం రుజువు కావడంతో నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష,3000-/ రూపాయల జరిమాన విధించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.



42
శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి కళ్యాణం వైభోగం

బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 7 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగారంగా వైభవంగా నిర్వహించారు. ఆర్డీవో మధుసూదన్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు అక్షింతలు సమర్పించారు. భక్తులు కొబ్బరికాయలు పూలు పండ్లు పసుపు కుంకుమలతో మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున, జడ్పీటిసి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్, ఈవో అద్లూరి అనూష, ట్రస్టు ఫౌండర్ పోరండ్ల శంకరయ్య, ధర్మకర్తలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### అక్రమంగా మట్టి తరలిస్తున్న
## వాహనాలు పట్టుకున్న పోలీసులు



మల్యాల, మార్చి 7 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం నూకపెల్లి వద్ద ఎలాంటి పర్మిషన్ లేకుండా మట్టిని తరలిస్తున్న వాహనాలను గురువారం రోజున పోలీసులు పట్టుకున్నారు.స్థానిక ఇటుక బట్టీలకు మద్దుట్ల శివారు నుండి నూకపెల్లికి అక్రమ మట్టిని తరలిస్తున్నారు.వాహనము నెంబర్ టీఎస్ 21 టి 3249 వాహనదారుడు చెన్న రాయమల్లు పై,అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమాని చెవులమద్ది శ్రీకాంత్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ కార్యక్రమం



గుండ్రుపేట మార్చి 7 (ప్రజా జ్యోతి): దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఈరోజు పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిల ఆరోగ్యం మరియు పరిశుభ్రత అనే అంశాల మీద అవగాహన కలిగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి ఎంపీహెచ్ఏ గారు మరియు అంగన్వాడి టీచర్స్ మమత మరియు రేణుక గారు పాల్గొని,హ్యాండ్ వాష్,శరీర పరిశుభ్రత, రుతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సమతుల ఆహారం, సేఫ్ అండ్ అన్ సేఫ్ టచ్, రోడ్ సేఫ్టీ వంటి అనేక విషయాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొంది రమేష్ మరియు ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## భక్తులకు సకల వసతులు ఏర్పాటు చేసాం
### ఆలయ కమిటీ అధ్యక్షుడు సంఘు రాజన్న

భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు సంఘు రాజన్న తెలిపారు. భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులుకండి. జాగారాలు ఉండే భక్తులు రాత్రి సమయంలో కొండపైకి వెళ్ళుటకు అన్ని సిద్ధం చేశామన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు**
**ఎన్నికల కమీషన్ కు సమర్పణ**
**పారదర్శకంగా ఓటరు జాబితా**
**రూపకల్పనకు చర్యలు**
**పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలపై**
**రాజకీయ పార్టీల ప్రతినిధులతో**
**సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -07: రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమీషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత మరో మారు ఓటరు జాబితా సవరణ ఉంటుందని, ఓటర్ జాబితాలో అవసరమైన మార్పులు ఉంటే ముందస్తుగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1వ తేదీ ప్రామాణికంగా చేసుకొని సంవత్సరానికి ఒకసారి ఓటర్ జాబితా సవరించడం జరిగేదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి 3 నెలలకు ఒకసారి ఓటర్ జాబితా అప్ డేట్ చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఒకే ఇంటిలో అధిక సంఖ్యలో ఓటర్లు నమోదు జరిగితే క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తున్నామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ మంథని జేఎన్టీయూ కళాశాలలో, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ మంచిర్యాలలో నిర్వహించడం జరుగుతుందని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ ప్రతినిధి సి.రవీందర్, సిపిఐ పార్టీ ప్రతినిధి టి.సదానందం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశిభూషణ్, భాజాపా పార్టీ ప్రతినిధి పి. సంపత్ రావు, తెదేపా పార్టీ ప్రతినిధి తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి యూ.రాజ్ కుమార్, బిఎస్పీ పార్టీ ప్రతినిధులు దుర్గయ్య, అనిల్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి

**పెద్దపల్లి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ**
**డాక్టర్ డి హేమంత్ కుమార్**
**ఘనంగా గాయత్రి కళాశాలలో**
**ముందస్తు అంతర్జాతీయ**
**మహిళా దినోత్సవ వేడుకలు**






పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 7: గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ డాక్టర్ డి హేమంత్ కుమార్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనేక రంగాలలో మహిళలు ముందంజలో ఉంటున్నారని, అనేక రంగాలలో మహిళలు రాణిస్తున్నారని రాజకీయాలలో, ప్రభుత్వ ఉద్యోగ రంగంలో,సాఫ్ట్వేర్ రంగాలలో, డాక్టర్లుగా, లాయర్లుగా, పోలీసు వ్యవస్థలో మరియు ఆర్మీ రంగంలో, పైలట్లుగా, రాణిస్తున్నరని తెలియజేశారు.ప్రతి ఒక్క మహిళ రాణి రుద్రమ దేవిల, ఝాన్సీ లక్ష్మీబాయిల ధైర్య సాహసాలు ప్రదర్శించాలని తెలియజేశారు. సమాజంలో స్త్రీ తల్లిగా, చెల్లిగా, భార్యగా అనేక బాధ్యతలు పోషిస్తుందని, మన భారత సమాజంలో స్త్రీకి ప్రత్యేక గౌరవం ఉందని స్త్రీని మన భారతదేశంలో గొప్పగా పూజిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాస్ (చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పెద్దపల్లి )మరియు కే.శ్రీధర్ , (వైస్ ప్రెసిడెంట్, బార్ అసోసియేషన్ పెద్దపల్లి), రమేష్ ఈసీ మెంబర్, పాల్గొన్నారు., దయచేసి స్కూల్ కరస్పాండెంట్ రజిని, ప్రిన్సిపాల్ ఎల్లంకి శ్రీనివాస్, తోడుపునూరి వెంకటేశం, కాలేజీ స్టూడెంట్, టీచర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ విదార్థులు అందరు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపినారు.కలాం కూడా బాల్యంలో చాల కష్టాలని ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగారని తెలిపినారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా తల్లి తండ్రులను గౌరవంగా చూసుకోవాలని వారు చూపించిన దారిలో అందరు నడుచుకోవాలని, మరియు అందరు కూడా తల్లి తండ్రులకు, చదువు నేర్పిన గురువులకు కూడా మంచి పేరు తీసుకరావాలని తెలిపినారు. గతం నాస్తి కాదు నేస్తం అన్నారు మహానుభావులు అంటే మన మూలలను మర్చిపోవద్దని తెలిపినారు. జ్యూడిషల్ డిపార్ట్మెంట్లో కూడా మహిళా జడ్జి లు అధికంగా వున్నారని తెలిపినారు. రాణి రుద్రమ దేవి, కిరణ్ బేడీ, సుధా మూర్తి వారు ఎలా ఈ స్థాయికి చేరుకున్నారో మీరు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో మంచి స్థాయిలో ఉండాలని తెలిపినారు. పార్లమెంట్లో ఈ మధ్య మహిళా బిల్ పాస్ ఐన విషయమును ఉదహరించారు.

## 2 రోజుల పాటు జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్**
**మార్చి 9న పెద్దపల్లి, రామగుండంలో జాబ్ మేళా**
**మార్చి 10న మంథనిలో జాబ్ మేళా నిర్వహణ**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -07: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో రెండు రోజుల పాటు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. హైదరాబాదులోని డిసిఎస్, స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 కు పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్.ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలని, 0 నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత ఉన్న అనేక జాబుల ఎంపిక జాబ్ మేళాలలో జరుగుతుందని, దాదాపు 5వేలకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. మార్చి 9న ఉదయం 10 గంటల నుంచి పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో, రామగుండంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో, మార్చి10న ఉదయం 10 గంటల నుంచి మంథనిలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాల కోసం పెద్దపల్లి కి చెందిన నిరుద్యోగులు 8148141515, 6300610339, రామగుండం కి చెందిన నిరుద్యోగులు 8886711991, 7288921431, మంథనికి చెందిన నిరుద్యోగులు 9030047303, 9642333668 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్ మార్చ్07,ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ నాసర్ లను నియామిస్తూ జగిత్యాల జిల్లా సేవదళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి, నాసర్ లను మండల నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు కృష్ణారావు, మల్లాపూర్ మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రిపల్లి మల్లయ్య, ఎర్ర భూమయ్య, రామ లక్ష్మణ్, కోటగిరి ఆనంద్ గౌడ్, ఎలెటి నర్సారెడ్డి, పుంద్ర లక్ష్మారెడ్డి, దురిశెట్టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# చిన్న, చిన్న మార్పులతో మహిళా సాధికారత సాధ్యం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మన ఇంటిలో అబ్బాయిలను, అమ్మాయిలను సమానంగా చూడాలి**
**మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలి**
**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -07: మన ఇంట్లో మనం అవలంబించే చిన్న, చిన్న మార్పులతో మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలను మరొకరు అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదని, తమకు తాముగా అన్ని రంగాలలో రాణించగల సత్తా మహిళలకు ఉందని కలెక్టర్ అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పనిచేసేందుకు ముందుకు వచ్చి తమ పాత్ర పోషించి నప్పుడు అభివృద్ధి చెందిన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఇంటిలో మనం అబ్బాయిలను, అమ్మాయిలను ఒకే రీతిలో చూడటం ప్రారంభించాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, మగ వారితో సమానంగా వారికి క్రీడలు, సైన్యం, మొదలగు రంగాలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మన ఇంటిలో ఆహారపు అలవాట్లలో సైతం ఎటువంటి భేదం చూపించవద్దని కలెక్టర్ సూచించారు. విద్య, ఆహారం, ఆర్థిక అంశాలలో మహిళలను సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని, దానితోనే మిగిలిన రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, మహిళలు బలమైన నమ్మకంతో ప్రతి రంగంలోనూ ఎదగాలని అన్నారు. మహిళలు ఒక పని ప్రారంభించే ముందు అన్ని రకాల ఆలోచించుకుని పక్కాగా చేస్తారని, బయట పనులతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగాలని, మన అవసరాలకు ఇతరులపై ఆధారపడకుండా ఉండాలని అన్నారు. వినూత్న ఆలోచనలతో మహిళలు వాణిజ్య రంగంలో సైతం రాణించాలని, చిన్న,చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప ఆర్థిక శక్తిగా ఎదగాలని ఆమె సూచించారు. మన ఇంటిలో ఉన్న ఆడపిల్ల ఎలా ఉండాలని కోరుకుంటామో, అదేవిధంగా మన ఇంటికి వచ్చిన మహిళను మనం జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. మన పిల్లలకు చిన్నతనం నుంచే మహిళలను గౌరవించడం నేర్పించాలని తెలిపారు.అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళ ప్రజా ప్రతినిధులు, జిల్లా మహిళా అధికారులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించి మెమెంటో, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు మహిళ దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళా ఉద్యోగులు చేసిన నృత్య ప్రదర్శనలు అద్భుతంగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. మహిళలపై వనరులు వెచ్చించండి దేశ పురోగతిని వేగవంతం చేయండి అనే నినాదానికి మద్దతు తెలుపుతూ జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డుపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రేణుక, జూలపల్లి ఎంపీపీ రమ, ఎలిగేడు ఎంపీపీ స్రవంతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ వైస్ ఛైర్మన్ స్థానం బింగి మహేష్ కైవసం

**బింగి మహేష్ కు 18 మంది మద్దతు**

వేములవాడ, మార్చి 7, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ స్థానం కోసం అదనపు కలెక్టర్ పూజరి గౌతమి ఆధ్వర్యంలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. వేములవాడ మున్సిపాలిటీలోని 28 వార్డు సభ్యులు, ఎక్స్ అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 29 మంది సభ్యులు హాజరయ్యారు. బింగి మహేష్ వైస్ చైర్మన్ కావడానికి మద్దతుగా అసమ్మతి బిఆర్ఎస్ కౌన్సిలర్ లు యాచమనేని శ్రీనివాస్ రావు, జయ, జడల శ్రీలక్ష్మి, ముప్పిడి సునందనల మద్దతుతో పాటు బిజెపి కాంగ్రెస్ సభ్యుల మద్దతు, ఎక్స్ ఆఫిసియో సభ్యులైన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మద్దతు తెలపడంతో మొత్తం 29 (28 కౌన్సిలర్లు, 1 ఎక్స్ ఆఫిసియో) మందిలో 18 మంది మద్దతు తెలుపడంతో బింగి మహేష్ వైస్ చైర్మన్ గా ఎంపికయ్యారు. బీఆర్ఎస్ నుంచి మారం కుమార్ పోటీలో ఉండగా ఆయనకు 10 మంది సభ్యులు మద్దతు తెలిపారు. బింగి మహేష్ ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పటాసులు పేల్చి సంబురాలు చేపట్టారు.

# హద్దులు దాటుతున్న రేషన్ బియ్యం

**బియ్యంకావాలా పైసలు కావాలా**
**డీలర్లేసూత్రధారులు**
**ప్రతి నెల ఇదే తంతు**
**పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు.**



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 7: పేదోళ్ల కడుపు నింపాలని ఆకలి చావులు ఉండొద్దనిసాహు ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌక ధరల దుకాణాలను నెలకొల్పి గ్రామాలకు బియ్యం సరఫరా చేస్తుంటే ఆ బియ్యాన్ని ప్రజలకు పంపించేసే చౌక ధరల దుకాణం డీలర్లు దందా చేస్తుడబ్బు సంపాదన ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బియ్యానికి వెళ్లిన లబ్ధిదారుల నుండి డీలర్లు తంబి వేయించుకొని బియ్యం కావాలా పైసలు కావాలా అంటూకిలో బియ్యానికి లబ్ధిదారునికి పది రూపాయలు ఇచ్చిబియ్యం తీసుకుంటున్నారు ఈ దందా డీలర్లతో పాటు మధ్య దళారీలు కూడాచేస్తున్నట్లు తెలుస్తోంది ఆ బియ్యాన్ని మధ్య దళారీలకుకిలో కు ఐదు రూపాయల లాభంతో15 రూపాయలకు అమ్మిసొమ్ము చేసుకొంటున్నారుమధ్య దళారి ట్రాలీ లారీలలో మహారాష్ట్రకు తరలించి కిలోకు25 నుండి28 రూపాయలకు అమ్మికోట్ల రూపాయల దండ కొనసాగిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు ఈ దందాప్రతి నెల విచ్చలావిడిగా కొనసాగుతూనే ఉంది అదుపు చేయవలసిన సివిల్ సప్లై రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో చూస్తూ ఏమి పట్టనట్లు చూస్తూ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు మామూళ్లు పుచ్చుకోకుంటే ప్రతి నెల ఇంత జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత సివిల్ సప్లై రెవెన్యూ అధికారులు స్పందించి తనిఖీలు ముమ్మరం చేసి రేషన్ బియ్యం దందాను అదుపు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు కోరుతున్నారు

## బడుగు, బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





కొడిమ్యాల,మార్చి 07,(ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 59 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం,బడుగు, బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో బాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పదిలం చేసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజమణి,ఎంపీడీవో స్వరూప,ఆర్ఐ రవి,ఎంపిటిసిలు రాజేశ్వరి,నాయకులు నారాయణ గౌడ్,జీవన్ రెడ్డి,మ్యాకల మల్లేశం,కడారి మల్లేశం,జితేందర్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన సామాజిక ఉద్యమనేత పేట భాస్కర్



కోరుట్ల టౌన్, మార్చ్ 07 ( ప్రజాజ్యోతి ) జాతీయ స్థాయిలో సామాజిక ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది. గత ముప్పై రెండు సంవత్సరాల క్రితం అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా ప్రారంభమైన ప్రస్థానం అక్షర జ్ఞానమే ఆయుధమంటు ప్రజాదండోర పత్రిక సంపాదకులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా క్రియశీలకంగా వ్యవరించారు. స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోసించిన తీరు ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తోంది. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకుగాను సోషల్ సర్వీస్ కేటాగిరిలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి ఈ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేశారు. యూనివర్సిటీ కో-ఆర్డినెటర్ స్ఫూర్తి సర్వీసెస్ సోసైటీ ఇండియా ఎన్జీవో చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 24న హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోగల సిటీ కల్చర్ ఆడిటోరియంలో అతిరథమహారధుల సమక్షంలో ఈ అవార్డు ప్రధానం చేయనున్నారని పేట భాస్కర్ తెలిపారు.

# ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరిసేది ఎప్పుడో?

మంథని, మార్చ్ 7 (ప్రజా జ్యోతి) ఎప్పటి మాదిరే ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ తేదీ మార్చి 8. నిజానికి ఇది శ్రామిక వనితలకు సంబంధించింది. శారీరకంగా, మానసికంగా ఏదైనా శ్రమే. ఆ రీత్యా చూసినపుడు దీనికి శతాధిక సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. మహిళకైనా పురుషులకైనా చైతన్య దృక్పథం హక్కుల అవగాహన ప్రధానం. ఈ రెండు ఉన్నప్పుడే ఇంటా బేటా గెలుపు సుసాధ్యం అవుతుంది. తాను జాగృతమై తోటి వారిని చైతన్యపరిచినప్పుడే ముందడుగు. ఎదుటి వ్యక్తి హక్కులకు భంగం కలిగించకుండా తన హక్కుల్ని తాను కోల్పోకుండా మెలిగినప్పుడే పురోగతి. వీటిని సమన్వయం చేసుకోవడంలోనే మహిళా శక్తి దాగుంది. రాజకీయ, స్వతంత్ర, ఆర్థిక సమానత, నిస్వార్థ ప్రభుత, జాతీయత ఉంటేనే దేశం రాణిస్తుంది. లేకుంటే దుర్భలమై క్షీణిస్తుంది. ఇప్పటికిప్పుడు మనకు కావాల్సింది, మనమంతా కోరుకో వలసింది ఇంకా చర్చల్ని కాదు. ఇంకా ఎంతో ఆచరణని మాటల మూటలు కట్టిపెట్టి చేతలు మొదలు పెడితేనే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సార్థకత.

**కెప్టెన్ లక్ష్మీ సెహగల్ తో మొదలైన శ్రామిక సంఘం**

వనితల జాగృతికి భారత్ లో మూల కేంద్రం గుజరాత్. అక్కడే కెప్టెన్ లక్ష్మీ  సెహగల్ మరి కొందరు నేతలుగా శ్రామిక సంఘం మొదలైంది. అటు తర్వాత పని పరిస్థితులు ఎప్పటికప్పుడు మరింతగా మెరుగవుతూ వచ్చాయి. అంతకుముందు ఎప్పుడో రష్యన్ శ్రామిక మహిళల ఆందోళన రాజ్యాధికారాన్ని ఓడించింది. తదుపరి ప్రభుత్వం ఓటు హక్కును అనుమతించింది. మహిళలు పోరు పతాక చేపట్టిన తేదీ అలనాటి గణన ప్రకారం మార్చి 8 కాబట్టే అది అంతర్జాతీయత సంతరించుకుంది. అప్పటి నుంచి మన దేశంలోనూ ఉత్సవ నిర్వహణ జరుగుతున్నది. గత పాతికెళ్ళను తరచి చూస్తే ఏటా ఒక ప్రచారంశాన్ని ఐక్యరాజ్య సమితి ప్రకటిస్తూ వస్తుంది. ప్రస్తుత అంశం లింగ సమానత్వం పాశ్చ వైద్యంలో సుశిక్షణ అందుకున్న తొలి భారతీయ వనితారత్నం ఆనంది భాయ్ అమెరికాకు మొదటగా ప్రయాణం చేసిన మహిళా మని తానే. మొట్టమొదటి ఆటో రిక్షా సారథిగా పేరొందిన మరొక భారతీయురాలు షీలా. అంగవైకల్యం ఉన్నప్పటికీ ఆత్మ విశ్వాసంతో ప్రథమంగా అత్యున్నత ఎవరెస్టు శిఖరాన్ని ఆలోచించిన పర్వతారోహకురాలు అరుణిమ. మౌడలింగ్ రంగానికి తలమానికంగా నిలిచారు రీటా. భారత ఆసియా క్రీడాకారిణిగాను చరిత్ర సృష్టించారు ఆర్తి. టెస్ట్ క్రికెట్లో తొలిసారి డబుల్ సంచరి చేసిన క్రీడా రమణి క్రికెటర్ మిథాలీ రాజ్. మొదటగా అంతరిక్షానికి చేరుకున్న భారతీయ సాహసి కల్పనా చావ్లా. తొలి మహిళ పోలీస్ అధికారినిగా రికార్డు నెలకొల్పిన కిరణ్ బేడీ. భారత వైమానిక దళానికి వన్నెతెచ్చిన పడతి అంజలి. వీరందరి స్ఫూర్తి నేపథ్యం మహిళా దినోత్సవానికి మరింత శోభనిచ్చింది,ఇస్తోంది.



**బాధ్యత మనందరిదీ**

వనిత అనే పదం వయో విభాగానికి మితం కాదు. బాలిక, యువతి, మహిళా, వృద్ధురాలు అందరూ ఆ కోవవారే. ఇంట్లోని ఆడవారిని గమనించి, గుర్తించి, ఆదరించి, గౌరవించడం తెలిస్తే బయట కూడా అదే విధమైన ప్రవర్తన ఉంటుంది. బాధ్యతల నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, అధికార, అనధికారులు ఎవరూ తప్పించుకోలేరు. ఒక స్త్రీమూర్తి పట్ల ఏదైనా ప్రచారం జరిగిందంటే స్పందన అత్యంత తీవ్రంగా ఉండి తీరాల్సిందే. ఇలా జరుగుతుందని తెలియదు, మేం అనుకోలేదు అని అన్న వాల్లుంటే సరిపోదు. మాకు తెలిసినంతవరకు బాగానే ఉండేవాడు ఎందుకో ఇప్పుడిలా అని నిందితుడి బంధువులు, స్నేహితులు సన్నాయి నొక్కులు నొక్కితే కుదరదు. మాకు చాలా బాధగా ఉందని ప్రజాప్రతినిధులు, సంతాప సానుభూతులు తెలిపినంత మాత్రాన ఏది ఒరిగి పడదు. సామాజిక బహిష్కరణ, చట్టపరమైన కఠిన శిక్ష మహిళలను నేరగాళ్ళ నించి పరిరక్షిస్తాయి. ప్రసార సమాచార సాధనాలు పడికట్టు పదాలను వదులుకోవాలి. అభల నిర్భాగ్యురాలు పాపం ఆడపిల్ల వంటి ఊకదంపుడు ప్రయోగాలు ఎంత త్వరగా మానితే అంత మంచిది.

**స్త్రీ పూజింపబడిన చోటే మానవజాతి మనుగడ**

"యత్ర నార్యాస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత" అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలు అందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని. కానీ దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తి పైన అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తుంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్యా, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు. కవి చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతనికి మనుగడ లేదు.

**ఆకాశంలో సగం ఆచరిస్తే సరి**

సాధికారత గురించి మాట్లాదాని వారు లేరు. మహిళలు మీకు జోహార్లు అంటూ ఏటేటా కవితలల్లే వారికి కొదవ లేదు. ఆకాశం అవకాశం నినాదాలు జోరు సరే సరి. టన్నులకొద్ది పద జ్ఞానం కన్నా ఎంతో కొంతైనా ఆచరించి చూపడం మిన్న. అది సహకారమైనప్పుడే ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరుస్తుంది. అంతేగాని ఇంటా బయట మాటలు చేతలు ఆమె కన్నీటికి కారణమైతే జాతికి నిష్కృతి ఉండదు. ప్రాంతీయం నుంచి అంతర్జాతీయ దాకా ఇంతే.

**స్త్రీ జాతికి స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందా..?**

ఆకాశంలో, అవకాశాల్లో సగం అన్నది నినాదంగా మిగలాల్సిందేనా? ఇది చెవికి ఇంపు కలిగించడమే తప్ప నేత్రానందం ప్రసాదించే అవకాశం లేదా? జనాభా లెక్కల ప్రకారం పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య తక్కువ అన్నది ప్రపంచ స్థితి.స్త్రీలు ప్రవేశించని రంగం లేదని నిపుణత కనబరచిన పనిలేదని పదేపదే చెప్పడం సరే. వారు నిలబడగలిగేలా చేస్తున్నామా? ఆత్మవిశ్వాసం కోల్పోకుండా చూస్తున్నామా? అన్నదే మనదేశంలో  నాటికి నేటికీ ప్రశ్న. స్త్రీలు అంటే అప్పటికి ఇప్పటికీ చిన్నచూపే. విధి నిర్వహణ ప్రదేశాల్లో రక్షణ అంతంత మాత్రమే. శ్రమకు సరిపడా ప్రతిఫలం లభిస్తుందా అన్నది ఈనాటికి సందేహాస్పదము. కాకుంటే గతంలో కంటే వర్తమానంలో ప్రశ్నించేతత్వం పెరిగింది. నిలదీసి నిగ్గదీసి నిలువునా కడిగిపారేసే ధీరత అలవాటుగా మారింది. ఆడవారిని కించపరిచే దుష్టశక్తుల పనిపట్టే తెగువ విస్తృతమవుతోంది. వీటన్నింటితో పాటు స్త్రీల పట్ల ఆలోచన ధోరణి ఇంకా మార్చుకోవలసిన అగత్యమైతే సమాజానికి చాలా ఉంది.






## కరాటేలో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన ఎల్ ఎఫ్ ఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, మార్చ్ 07 ( ప్రజాజ్యోతి ) తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఓపెన్ కరాటేలో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన ఎల్ ఎఫ్ ఎస్ విద్యార్థులు వేములవాడ జిల్లా లోని మహా లిగేశ్వరా గార్డెన్ లో 4th తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియనిప్ పోటీలు మార్చ్ 3 న వేములవాడ లో నిర్వహించారు. ఈ కరాటే పోటీల్లో కటాస్, కుమ్మితే విభాగాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఇందూరి హర్షిత్ (3 class ) బంగారు, రజత పతకం, కుందారపు బన్నిధర్ (5class ) కాంస్య,రజత పతకం, జగల షణ్ముఖ తేజ (8 class ) కాంస్య ,రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసానికి, ఆత్మరక్షనకు కరాటే లాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ అల్లె రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక లభ్యతపై కట్టుదిట్టమైన నివేదిక సమర్పించాలి

**ఇసుక లభ్యతపై కట్టుదిట్టమైన నివేదిక సమర్పించాలి**
**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మార్చి –07: జిల్లాలోని ఇసుక రీచ్ లలో ఉన్న ఇసుక లభ్యతపై కట్టు దిట్టమైన నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 26 ఇసుక రీచ్ లను మరోసారి మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జలాలు, నీటి పారుదల శాఖ, టిఎస్ఎండిసి శాఖలు సంయుక్తంగా పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉన్న ఇసుక పై కట్టుదిట్టమైన నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో నిర్వహించే నీటి పారుదల ప్రాజెక్టు పనులకు, ప్రభుత్వ కార్యక్రమాలకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సాయంత్రం 6 గంటల తరువాత ఇసుక రీచ్ లో నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ వే బిల్లు జారీ చేయవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మైనింగ్ శాఖ ఎడి సాయి నాథ్, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 11న ఐటిఐ లో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా

**ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహాచారి**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి–07: మార్చి 11న ఐటిఐలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నా మని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.నరసింహా చారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ ఆధ్వర్యంలో మార్చి 11న సోమవారం ఉదయం 9–30 గంటలకు పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. నందు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ మేళాకు హైదరాబాద్, కరీంనగర్ నుండి పలు కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. ఐ.టి.ఐ. పాసైన అభ్యర్థులు, పాస్ అయి అప్రెంటిస్ షిప్ రాని అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు www.apprentice-shipindia.gov.in. అనే వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని సరియైన ధృవపత్రాలతో (ఎస్.ఎస్.సి , ఐ.టి.ఐ., బయోడేటా, ఆధార్ కార్డ్ , రెండు ఫోటోలు, బ్యాంక్ అకౌంట్ ) పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో మార్చి 11న హాజరు కావాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్ మార్చ్07,ప్రజా జ్యోతి:కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ నాసర్ లను నియామిస్తూ జగిత్యాల జిల్లా సేవదళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి, నాసర్ లను మండల నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియ మకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు కృష్ణారావు, మల్లాపూర్ మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రిపల్లి మల్లయ్య, ఎర్ర భూమయ్య, రామ లక్ష్మణ్, కోటగిరి ఆనంద్ గౌడ్, ఎలెటి నర్సారెడ్డి, పుంద్ర లక్ష్మారెడ్డి, దురిశెట్టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.













